# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 318 మంగళవారం, జులై 15, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam




## గ్లాస్‌లో సోడా కాదు

# గోదావరి జలాలు

## రేషన్ కార్డుల పంపిణీ సభలో సీఎం రేవంత్ ఫైర్

- తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలి తీర్చే ఆయుధమన్న రేవంత్ రెడ్డి
- పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు

**హైదరాబాద్** ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలని సన్నబియ్యం ఇచ్చాం, రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇచ్చేందుకు తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. సాయుధ రైతాంగ పోరాటం చేసిన గడ్డ నల్గొండ, తుంగతుర్తి నల్గొండ చరిత్ర నే తెలంగాణ చరిత్ర అంటే అతిశయోక్తి కాదన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు కట్టి నల్గొండ రైతులకు నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఉంటే గోదావరి జలాలు మూడు రోజులలో తీసుకు వస్తానని ఒకరు అంటున్నారని గ్లాస్ లో సోడా కాదు గోదావరి జలాలు తీసుకురావడానికని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు అధికారం లో ఉన్నపుడు ఎందుకు గోదావరి నీళ్లు తీసుకురాలేదని ప్రశ్నించారు. సొంత మండలానికి ఎంఆర్ఓ ఆఫీస్ తీసుకురాని సన్నాసి మమల్నిఅంటావా అని మండిపడ్డారు. 10 ఏళ్ళు అధికారం లో ఉన్న బీఆర్ఎస్ వాళ్లకు రేషన్ కార్డు లు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. పేదలకు బుక్కెడు బువ్వ పెట్టాలన్న ఆలోచన పదేళ్లు పరిపాలించిన వారికి రాలేదన్నారు. మా ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నదని, బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో బెల్టుషాప్ లు ఉంటే మా ప్రభుత్వం లో సన్నబియ్యం కోసం జనం బారులు తీరుతున్నారని గుర్తు చేశారు.

2లో..

## దేశవ్యాప్తంగా భారీ ఐటీ దాడులు

### - ఈ లిస్ట్ లో మీరు ఉన్నారా.?



**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను శాఖ భారీ ఆపరేషన్ చేపట్టింది. వ్యక్తులు, సంస్థలపైనా భారీ ఎత్తున దాడులు నిర్వహిస్తోంది. నకిలీ పత్రాలతో, క్లెయిమ్ లతో ఆదాయపు పన్ను మినహాయింపులు పొంది ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న వారిని టార్గెట్ చేసుకుని ఈ దాడులు నిర్వహిస్తోంది. దేశంలోని వివిధ నగరాల్లో ఏకకాలంలో ఈ దాడులు జరుగుతున్నాయి. ఆదాయపు పన్ను వసూలు విషయంలో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ, గడువులు పెంచుతూ మధ్యతరగతి, వేతన

2లో..

## పాకిస్థాన్ క్రికెట్‌లో సంక్షోభం

### - భారీ అవినీతి భాగోతం బట్టబయలు



ఇస్లామాబాద్ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)లో భారీ ఆర్థిక అవినీతి, అక్రమ నియామకాల భాగోతం బట్టబయలైంది. ఈ మేరకు ఆడిటర్ జనరల్ ఆఫ్

2లో..

## మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా

### మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

- కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు
- పిల్లలను తల్లిదండ్రులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు..
- రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని హెచ్చరిక



**హైదరాబాద్** 'కడుపున పుట్టిన పిల్లలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి నోట అమ్మవారు పలికారు. అయితే, రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో వారు అది అనుభవిస్తారు, తాను అడ్డురానని స్పష్టం చేశారు. 'ఈసారి చాలా సంతోషంగా పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి కాకుండా నిత్యం కొలిచే వారికే నా ఆశీస్సులు ఉంటాయి' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవంతో సంతృప్తి చెందావా అని అర్చకులు ఆమెను ప్రశ్నించారు. అందుకు మాతంగి స్వర్ణలత సమాధానం చెబుతూ ప్రజలంతా డప్పుచప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ తనకు బోనాలు సమర్పించారని తెలిపారు. వచ్చిన ప్రతి బోనాన్ని తాను సంతోషంగా అందుకున్నానని పలికారు. కానీ, ఏటా ఉత్సవానికి ఏదో ఒక ఆటంకం కల్పిస్తున్నారని తనను ఎవరూ లెక్కచేయడం లేదని అమ్మవారు చెప్పారు. రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా, గోరంతైనా

2లో..

## కవితపై మండలి చైర్మన్‌కు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

### - కవిత అనుచరులు విధ్వంసం సృష్టించారని ఫిర్యాదు
### - తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడి

**హైదరాబాద్** ఆదివారం తనపై హత్యాయత్నం జరిగిందని, ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కవిత అనుచరుల విధ్వంసాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఈరోజు మండలి చైర్మన్?ను కలిసిన మల్లన్న దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి చేసిన విధ్వంసాన్ని చైర్మన్‌కు వివరించానని తెలిపారు. డీజీపీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. కార్యాలయంపై దాడి నేపథ్యంలో తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను



2లో..

## మంగళగిరిలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

### - అధికారులకు లోకేష్ 100 రోజుల ఛాలెంజ్

**మంగళగిరి** ఏపీలోని మంగళగిరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నారా లోకేష్ ఈ సీటును తన కంచుకోటగా మార్చుకునేందుకు అంది వచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. ఇప్పటికే మంగళగిరిలో ఎలక్ట్రిక్ బస్సుల్ని రాష్ట్రంలో అందరి కంటే ముందుగా ప్రారంభించిన లోకేష్, ఇప్పుడు మరో విషయంలో అధికారులకు టార్గెట్ పెట్టేశారు. అందుకు 100 రోజుల గడువు కూడా ఇచ్చారు.
రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే మంగళగిరిలో రూడ్లపై గుంతలు ఎక్కువగానే



ఉన్నట్లు తాజాగా గుర్తించిన మంత్రి నారా లోకేష్ అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహించారు. దీంతో 100 రోజుల్లో మంగళగిరిని గుంతలు లేని పట్టణంగా మార్చాలని

2లో..

## రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగం

- 'శ్రీమద్భాగవతం' ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అన్న ముఖ్యమంత్రి
- 'రామాయణం' సీరియల్‌లా 'శ్రీమద్భాగవతం-పార్ట్1' విజయం సాధించాలని ఆకాంక్షించిన సీఎం



**హైదరాబాద్** హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్ భాగవతం పార్ట్-1' చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం చిత్రీకరణ జరగడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన స్టూడియో అని ఆయన ప్రశంసించారు. రామాయణం, మహాభారతం, భాగవతం వంటి పౌరాణిక గ్రంథాలు మన జీవనంలో అంతర్భాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి గొప్ప కథలను ప్రస్తుత తరానికి మరోసారి దృశ్యకావ్యం రూపంలో అందించాలనే నిర్ణయం తీసుకున్న నిర్మాతలను ఆయన అభినందించారు. తరం మారుతున్న ఈ తరుణంలో ఇలాంటి అద్భుతమైన ఆధ్యాత్మిక కథాంశంతో సినిమా తీయడం గొప్ప విషయమని కొనియాడారు. దాదాపు 40 ఏళ్ల క్రితం టీవీల్లో రామాయణం సీరియల్

2లో..

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

### - మహిళా కమిషన్‌కు తెలంగాణ జాగృతి ఫిర్యాదు



**హైదరాబాద్** తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట తెలంగాణ జాగృతి మహిళా నాయకుల ఆందోళనకు దిగారు. ఫిర్యాదు చేయడానికి వస్తే చైర్ పర్సన్ అందుబాటులో లేకపోవడంతో వారు నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ కవితపై, మహిళా లోకంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ ఫిర్యాదు తీసుకునే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని మహిళా కమిషన్ ఆఫీసు ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లా అండ్ ఆర్డర్ ఐజీ రమణ కుమార్ కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆదివారం నాడు ఫిర్యాదు చేశారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మహిళా కమిషన్ కు తెలంగాణ జాగృతి మహిళా విభాగం నాయకులు ఫిర్యాదు చేశారు.

2లో..

# మహిళా కమిషన్ ముందు జాగృతి నిరసన

**సికింద్రాబాద్ :** ఇటీవల ఎమ్మెల్సీ కవిత పట్ల తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యల నేపద్యంలో తెలంగాణ జాగృతి విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న పై కెసు నమోదు చేసి అరెస్ట్ చేసే వరకు ఇక్కడి నుండి కదలమని హెచ్చరిస్తున్న మహిళలు. చైర్ పర్సన్ నేరెళ్ల శారద ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ కవిత పట్ల తీన్మార్ మల్లన్న చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై మండిపడ్డారు. తెలంగాణలో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణ ఆడపడుచులను, మహిళలను అవమానించే విధంగా తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలు తెలంగాణ మహిళా సమాజాన్ని కంటతడి పెట్టించినట్లు తెలిపారు. తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు.

# మద్యం మత్తులో పోకిరీల హంగామా

**ఉప్పల్** మద్యం మత్తులో పోకిరీలు రెచ్చిపోయారు. ఉప్పల్ చీ రోడ్డు వద్ద వాహనాలతో రోడ్డు బ్లాక్ కావడంతో క్యాబ్ డ్రైవర్ హారన్ కొట్టాడు. దీంతో రెచ్చిపోయిన దుండగులు క్యాబ్ డ్రైవర్పై గొడవకు దిగారు. అంతటితో ఆగకుండా కారు డోర్ తెరిచి, లోపల కూర్చున్న ఐటీ ఉద్యోగులపై దాడి చేశాడు. పోకిరీల వికృత చేష్టలతో కారును స్టార్ట్ చేయగా స్కూటీపై కారును వెంబడించారు. దీంతో కారులో ఉన్నవారు పోలీసులను ఆశ్రయించటంతో దుండగులు పరారయ్యారు

## అహ్మదీయ ముస్లీం కమ్యూనిటీ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

**హైదరాబాద్** అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ హైదరాబాద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సైదాబాద్ లోని కమ్యూనిటీ మసీద్ లో రక్తదాన శిబిరనీ నిర్వహించారు.కమ్యూనిటీ మహిళా విభాగాధ్యక్షురాలు మర్యమ్ అజీమ్ నేతృత్వంలో కమ్యూనిటీకి చెందిన అనేకమంది వలంటీర్లు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ తరహా మానవతా మరియు శాంతి ప్రోత్సహక కార్యకలాపాలు అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ తరచుగా నిర్వహిస్తుందని తెలిపారు
అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఒక శాంతి స్థాపన కొరకై కృషి చేసే ముస్లిం సముదాయం, కమ్యూనిటీ నీ 1889లో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ స్థాపించారని వివరించారు.ఈ కమ్యూనిటీ ప్రధాన కార్యాలయం పంజాబ్ రాష్ట్రంలోని ఖాదియాన్లో ఉందన్నారు. కమ్యూనిటీకి సంబంధించిన మానవ సేవ శాఖ 'హ్యూమానిటీ ఫస్ట్" ప్రపంచవ్యాప్తంగా ఆహారం, త్రాగునీరు, పునరావాసం మరియు విపత్తు సహాయ కార్యకలాపాలలో సేవలందిస్తోందని తెలిపారు.

# జీడిమెట్లలో కల్తీ కల్లు హల్చల్

**హైదరాబాద్** గత వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన కల్తీ కల్లు ఘటనలో గాంధీ,నిమ్స్ హాస్పిటల్ లలో వందల మంది నిస్సహయస్థితిలో పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఘటన మరవకముందే జీడిమెట్ల లో మరో కల్తీకల్ లుఘటన తీవ్ర భయాందోళనలు కలిగిస్తుంది జీడిమెట్ల పియస్ పరిదిలోని షాపూర్ నగర్ కల్లు కంపౌండ్ లో కల్తీకల్లు తాగిన భార్య భర్తలు లచ్చిరాం,సాక్రిభాయ్ లు గంట వ్యవధిలోనే పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ అదే కల్లుతో చేతులు,మొహం కడుక్కుంటూ తీవ్ర ఒళ్లునొప్పుల పాలయ్యారు..వీరి వ్యవహారం గమనించిన కల్లు భాదితుల కుమారుడు 108 సహాయంతో గాంధీహస్పిటల్ కు తరలించారు.. గాంధీహస్పిటల్ లో బాధితులను పరీక్షించిన వైద్యులు రెగ్యూలర్ గా ఎక్కడ కల్లు తాగుతున్నారో అక్కడే తాగాలని చెప్పి డిశ్చార్జి చేశారని కల్లు బాధితుల కుమారుడు చెప్పడం కొసమెరుపు.

## ఏడుగురు మృతి..

# స్పందించిన జగన్

అన్నమయ్య జిల్లా రెడ్డిపల్లె చెరువు కట్టపై లారీ బోల్తా పడి ఏడుగురు మృతి చెందారు.మరికొందరికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నలుగురు నిందితుల అరెస్ట్..

## రూ.16లక్షల చోరీ సొత్తు స్వాధీనం..



**కాకినాడ :** జిల్లాలో చోరీలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి రూ.16లక్షల రూపాయల విలువ చేసే 119గ్రాముల బంగారు ఆభరణాలు,1567గ్రాముల వెండి ఆభరణాలను, ఒక పల్సర్ మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ డిఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ సీఐ చైతన్య కృష్ణ వెల్లడించారు. స్థానిక డీఎస్పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.కాకినాడ జగన్నాథపురం కు చెందిన గంపల సతీష్(25),యానాం కు చెందిన మల్లాడి దుర్గాప్రసాద్(26),కాలాడి అర్జున రావు(23),బిక్కవోలుకు చెందిన గొర్రిపూడి వెంకటరమణ(42)ముఠాగా ఏర్పడి చోరీలు చేస్తున్నారన్నారు. 5కేసులలో వీరిని అరెస్ట్ చేశామన్నారు. మరో కేసులో రేఖాడి వెంకటేశ్వర్లు(23)ను అరెస్ట్ చేసి రూ.1,60,000లు విలువ చేసే 16గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.క్రైమ్ సీఐ వి.కృష్ణ, పోర్ట్ సీఐ పి.సునీల్ కుమార్,ఇంద్రపాలెం ఎస్సై ఎమ్. వీరబాబు,ఇంద్రపాలెం,పోర్టు పోలీసు స్టేషన్ల పోలీసులు, సీసీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ మల్లు రవి పుట్టిన రోజు వేడుకలు

**హైదరాబాద్** నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి 75వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు బన్సూరి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన 75 కేజీల భారీ కేక్ను అభిమానులు, కార్యకర్తలు, నేతల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎంపీ జితేందర్రెడ్డి తదితరులు ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మల్లు రవి పుట్టిన రోజు సందర్భంగా ఉమ్మడి మహిబూబ్నగర్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకోవడంతో జూబ్లీహిల్స్ రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.

## నాయుడుపేట దొంగతనం కేసును

# ఛేధించిన పోలీసులు



**తిరుపతి** నాయుడుపేటలో భారీ దొంగతనం కేసును ఛేదించామని చిత్తూరు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. గంగినేని హరీంద్ర ఇంట్లో 52 సవర్ల బంగారును దుండగులు దొంగిలించారు. దానిపై నాయుడు పేట పోలీసులు కేసు నమోదు చేసి ఛేదించారని అన్నారు. వారం రోజుల్లో నిందితుడు చందక మణికంఠ అరెస్టు చేశాం . నిందితుడి వద్ద నుండి దొంగ సొత్తు స్వాధీనం చేసుకున్నాం. ఈ ఏడాది నాయుడుపేటలో చేసిన 4 దొంగతనాలని నిందితుడు అంగీకరించాడు. చందక మణికంఠపై ఇప్పటికే 14 కేసులు నమోదు అయ్యాయి. విశాఖ, తడ, శ్రీ సిటీ, వరదయపాలెం పీఎస్ లో కేసులున్నాయని అయన అన్నారు.

## రెడ్లలో పేద విద్యార్థులకు

# ఆర్థిక సహాయాన్ని అందిద్దాం

**- రెడ్ల ఐక్యవేదిక పిలుపు**




**బ్రహ్మంగారిమఠం** రెడ్లలో చాలామంది కటిక పేదలు ఉన్నారని అటువంటి పేదల పిల్లలకు హార్దిక సహాయం అందించాల్సిన అవసరం రెడ్ల ఐక్యవేదికపై ఎంతైనా ఉందని అటువంటి పేద విద్యార్థులకు హార్దిక సహాయాన్ని అందిద్దామని సంయుక్తంగా రెడ్ల ఐక్యవేదిక సదస్సులో సభ్యులు పిలుపునిచ్చారు.నెల్లూరు, శాంతినగర్, నిర్మల సౌధలో రెడ్లఐక్యవేదికసమావేశం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి రెడ్ల ఐక్యవేదిక సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక మంది వ్యక్తులు ఉపన్యసించడం జరిగినది ఈ సందర్భంగా మహిళా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కవిత రెడ్డి గారి సహకారంతో విద్యార్థిని పిచ్చల అనిత, డీకే డబ్ల్యూ కాలేజ్, ఇంటర్మీడియట్లో 958/1000 టాపర్ గా వచ్చిన సందర్భంగా ప్రోత్సాహక బహుమతిగా 5000 నగదును, డీకే డబ్ల్యూ లెక్చరర్ సుబ్బారెడ్డి గారు 3000 రూపాయలు మరియు వెందోటి ధనుంజయ రెడ్డి గారు 2000 రూపాయలు కలిపి మొత్తం 10,000 చెక్కు రూపంలో విద్యార్థిని అనితకి అందించారు. అలాగే డీకే డబ్ల్యూ కాలేజీ బల్లలల - రిపేరు కు ప్రిన్సిపాల్ రమణారెడ్డి సహాయంకోరగ శ్రీ మేడా హరినారాయణ రెడ్డి( 25వేలు), శ్రీ బొమ్మా సతీష్ రెడ్డి (10వేలు), శ్రీ మొచర్ల సుధాకర్ రెడ్డి (10వేలు), యద్దల రామచంద్రా రెడ్డి (5వేలు) గార్లు బల్లలకు సహాయం చేయడం జరిగింది. అలాగే ఈ నెలలో పుట్టిన కృపాకర్ రెడ్డి, మేడా హరినారాయణ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, శ్యామల నరసింహ రెడ్డి మరియు లాయర్ సృజనా రెడ్డి వారందరితో కేక్ కటింగ్ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నిర్మల నరసింహారెడ్డి. కార్యదర్శి గుండాల ప్రతాపరెడ్డి, గౌరవాధ్యక్షులు కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు హైటెక్ రమణారెడ్డి గారు, కమిటీ సభ్యులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, దేవళ్ళ కృపాకర్ రెడ్డి, మోచర్ల సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి , కల్లూరు రమణారెడ్డి, మహిళా సభ్యులు సుజాత రెడ్డి, రాజేశ్వరి రెడ్డి, సృజన రెడ్డి పాల్గొన్నారు

# గొంది గ్రామంలో దొంగల హల్ చల్

**నరసాపురం** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం గొంది గ్రామంలో దొంగలు హల్ చల్ చేశారు గ్రామంలోని రెండు ఇల్లు దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడ్డారు తాళాలు పగలగొట్టి సుమారు 3 కాసుల బంగారం సుమారు 25 తులాల వెండి ఆభరణాలను దోచుకుపో యారు బాధితులు ఫిర్యాదు తో పోలీసులు సంఘటన ప్రదేశాన్ని చేరుకున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరిస్తున్నారు.

# సింహాచలానికి పోటెత్తిన భక్తులు

**సింహాచలం** విశాఖ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వా మిని దర్శించుకోవడా నికి భక్తులు పోటెత్తారు. గిరిప్రదక్షిణ, ఆర్జిత సేవలు, గరుడ సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. సింహాద్రినాథుడి ఆర్జిత సేవల్లో భాగంగా గరుడ సేవను ఘనంగా జరిపించారు. సింహాద్రినాథుడు ఉత్సవమూర్తి ప్రతినిధి గోవిందరాజ స్వామిని సర్వాభరణాలతో అందంగా అలంకరించి గరుడ వాహనంపై ఆశీనులను చేశారు.

భక్తులు గోత్రనామా లతో సంకల్పం చెప్పి వారి పేరిట ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపిం చారు. సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గరుడ సేవలో పాల్గొంటే భక్తుల గ్రహదోషాలు తొలగిపోతాయని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉంటాయన్నది అప్పన్న భక్తకోటి ప్రగాఢ విశ్వాసం.

## రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగం

వస్తుందంటే బయట రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోయేవని, ప్రజలందరూ టీవీల ముందు కూర్చుని చూసేవారని ఆయన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అంతలా ఆ సీరియల్ ప్రజాధారణ పొందిందన్నారు.'రామోజీ ఫిల్మ్ సిటీ వంటి గొప్ప స్టూడియో తెలంగాణలో ఉందని చెప్పడానికి నేను గర్విస్తున్నాను' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఫిల్మ్ సిటీ కేవలం చిత్ర నిర్మాణానికే కాకుండా, పర్యాటకానికి, రాష్ట్ర ప్రతిష్టకు కూడా ఎంతగానో దోహదపడుతుందని ఆయన పరోక్షంగా సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. అలాగే, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందుకోసం ఒక సమగ్రమైన '2047 విజన్ డాక్యుమెంట్'ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ డాక్యుమెంట్లో సినీ రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయం (చాప్టర్) ఉంటుందని స్పష్టం చేశారు. 'రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ గతంలో ఎంతటి ప్రజాదరణ పొందిందో 'శ్రీమద్ భాగవతం పార్ట్-1' కూడా అంతే పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.ఈ చిత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక చిత్ర నిర్మాణానికి కొత్త ఊపిరి పోస్తుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా సినీ రంగానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ క్రికెట్లో సంక్షోభం

పాకిస్తాన్ నిర్వహించిన ఆడిట్ రిపోర్ట్ ద్వారా వెల్లడైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఈ అవకతవకలు మొత్తం 600 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు రిపోర్ట్ తెలిపింది. ఈ ఆడిట్ నివేదిక పాకిస్తాన్ క్రికెట్ బోర్డు యొక్క ఆర్థిక నిర్వహణలో తీవ్రమైన లోపాలను బయటపెట్టింది. దీనితో బోర్డు ఇప్పుడు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఆడిట్ రిపోర్ట్ ప్రకారం, టికెటింగ్ కాంట్రాక్టులు, మీడియా హక్కులు, బ్రాడ్కాస్టింగ్ ఒప్పందాలు పారదర్శకత లేకుండా కేటాయించినట్టు గుర్తించారు. రూ.500 కోట్ల స్పాన్సర్షిప్ మొత్తం రికవరీ కాకపోవడం ఆడిట్లో బయటపడింది. అలాగే, రూ.43.9 కోట్ల మీడియా హక్కులను రిజర్వ్ ధర కంటే తక్కువకు ఇచ్చినట్లు గుర్తించబడింది. అలాగే,అంతర్జాతీయ మ్యాచ్ల సమయంలో భద్రత కోసం పోలీసులకు భోజన ఖర్చుల కింద రూ.6.3 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. ఇది అనవసరమైన ఖర్చుగా గుర్తించబడింది. అంతేకాక, మ్యాచ్ అధికారులకు రూ.38 లక్షల అధిక చెల్లింపులు, మీడియా డైరెక్టర్ను నెలకు 9 లక్షల రూపాయలతో నియమించడం వంటి అక్రమ నియామకాలు కూడా జరిగాయని వివరించింది. ఇంకా, 2023 ఫిబ్రవరి నుంచి జూన్ 2024 వరకు పీసీబీ చైర్మన్కు యుటిలిటీ ఛార్జీలు, ఇంధనం, వసతి కోసం రూ.41 లక్షలు అనధికారంగా చెల్లించినట్లు రిపోర్ట్ వెల్లడించింది. ఈ చెల్లింపులు పీసీబీ చైర్మన్ మొహిసిన్ నక్వీ పాక్ హోం మంత్రిగా ఉన్న సమయంలో జరిగాయని, ఇది చట్టవిరుద్ధమని ఆడిట్ రిపోర్ట్ పేర్కొంది.ఈ అవకతవకలు పీసీబీలో దీర్ఘకాలంగా నడుస్తున్న అవినీతి, రాజకీయ జోక్యం, మరియు నిర్వహణ లోపాలను సూచిస్తున్నాయి. పాకిస్తాన్ ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లో శక్తివంతమైన టీమ్ గా గుర్తింపు పొందినప్పటికీ, ఇటువంటి ఆర్థిక అక్రమాలు మరియు నిర్వహణ సమస్యల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. తాజాగా ఆడిట్ రిపోర్ట్ బయటకు రావడంతో, పాకిస్థాన్ క్రికెట్ మరోసారి సంక్షోభంలో చిక్కుకుంది.

# గ్లాస్లో సోడా కాదు గోదావరి జలాలు

మా ప్రభుత్వం పైన కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు.. రైతులకు500 రూపాయల బోనస్, సన్నబియ్యం,రైతు భరోసా,రైతు రుణ మాఫీ లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యమయ్యాయన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించామన్నారు. రైతు భరోసా ఇవ్వమని బీఆర్ఎస్ ప్రచారం చేసింది, కానీ 9 రోజులలోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి వాళ్లలో సంతోషం నింపామని తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ చేశాం, 2.85 లక్షల ధ్యానం పండించి దేశం లోనే నెంబర్ 1 గా నిలిచామన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషం గా ఉంటుంది, సోనియమ్మ కల నెరవేరుతుందని తెలిపారు. కొత్త గా 5.6 లక్షల మంది కి రేషన్ కార్డులు మంజూరు చేశామని సీఎం తెలిపారు. 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేశామన్నారు. 3.10 కోట్లమంది కి సన్నబియ్యం పంపిణీ చేశాం, 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 2 చీరలు పంపిణీ చేయబోతున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల గ్రూప్ లకు 21 వేల కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నామని ఆర్టీసీ బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం ఇందుకోసం 6500 కోట్ల రూపాయల ఖర్చు చేశామని తెలిపారు. మహిళా సంఘాల లకు బస్ లు కొనిస్తున్నాం, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నాం, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయించి 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కి ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ప్రభుత్వ స్కూల్స్ బాగు చేయించాం..60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి దేశం లోనే రికార్డ్ సృష్టించామని గుర్తు చేశారు.2 ఏళ్ల లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం అయింది 60 ఏళ్ల లో కాంగ్రెస్ కట్టిన నాగార్జున సాగర్,శ్రీశైలం,ఎస్ ఆర్ ఎస్ పీ,జూరాల లాంటి ప్రాజెక్ట్ లు ఎలా ఉన్నాయి.? కాళేశ్వరం ఎలా ఉందో చర్చకు సిద్ధమా అని సవాల్ చచేశారు. ప్రాజెక్టుల వద్ద మిమ్మల్ని నీ ఊరి తీసినా పాపం లేదని మండిపడ్డారు. తుంగతుర్తి కి గోదావరి జలాలు తీసుకువచ్చి తీరుతామని రేవంత్ హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లాలో ఒక గంజాయి మొక్క ఉంది, వచ్చే ఎన్నికల్లో పీకేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల్ని గెలిపించే బాధ్యత మాదని త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీ తో పార్టీ ని గెలిపించాలన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ అధికారం లో ఉంటుంది తెలంగాణ గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగురుతుంది, తెలంగాణ ను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా తీర్చిదిదుతామని భరోసా ఇచ్చారు.

# దేశవ్యాప్తంగా భారీ ఐటీ దాడులు

జీవులకు ఊరటనిస్తున్న ఐటీ శాఖ ఇప్పుడు ఫేక్ మినహాయింపులు తీసుకుంటున్న వారిపై కొరడా ఝుళిపిస్తోంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు విరాళాలు, ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల విషయంలో ఫేక్ డాక్యుమెంట్లు సమర్పించడం ద్వారా భారీగా ఖజానాకు గండి కొడుతున్నట్లు అధికారులు గుర్తించారు.దీంతో ఐటీ చెల్లింపుదారులు ఆయా మినహాయింపులు పొందేందుకు వీలుగా వీరికి ఫేక్ పత్రాలు తయారీ, సమర్పణ విషయంలో సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థలపై దాడులు చేస్తున్నారు. అలాగే పలువురు అకౌంటెంట్ల కార్యాలయాలపైనా ఈ దాడులు జరుగుతున్నాయి. వాస్తవానికి నకిలీ పత్రాలతో మినహాయింపులు తీసుకున్న పలువురు వ్యక్తులు, సంస్థల రిటర్న్ లపై అనుమానం వచ్చి సవరించిన రిటర్న్ లు దాఖలు చేయాలని ఐటీ శాఖ నోటీసులు పంపినా పట్టించుకోని వారిని టార్గెట్ చేసుకుని ఈ దాడులు నిర్వహిస్తున్నారు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం రాజకీయ పార్టీలకు విరాళాలు, పిల్లల ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల్ని రిటర్న్ లు వేసేటప్పుడు మినహాయింపులుగా చూపించుకోవచ్చు. అయితే ఇదే అదనుగా ఫేక్ పత్రాలు సృష్టించి భారీగా మినహాయింపులకు క్లెయిమ్ చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఐటీ శాఖ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫలించట్లేదు. ఈ నేపథ్యంలో దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నారు.

# మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా

తనకు దక్కడంలేదని, సక్రమంగా పూజలు జరిపించాలి బాలకా అంటూ అమ్మవారు ఆగ్రహించారు. తాను కన్నెర్ర జేస్తే, రక్తం కక్కుకుని చస్తారంటూ హెచ్చరించారు. అమ్మవారి ప్రశ్నలకు ఆలయ ప్రధానార్చకుడు సమాధానమిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా తాము దగ్గరుండి పూజలు చేయిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి ఎలాంటి లోటుపాట్లు, పొరపాట్లు జరగనివ్వబోమని అమ్మవారిని వేడుకున్నారు. దీంతో అమ్మవారు పూనిన మాతంగి స్వర్ణలత శాంతించారు.

# కవితపై మండలి చైర్మన్కు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

కోరానని తీన్మార్ మల్లన్న తెలిపారు.కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. దాడి ఘటనపై విచారణ జరుపుతామని మండలి చైర్మన్ హామీ ఇచ్చారని వెల్లడించారు. కవిత బీసీ నినాదం వినిపించడంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. బీసీల కట్టుబాట్లు, పదజాలం ఏమిటో కవితకు తెలియదని వ్యాఖ్యానించారు.

బీసీల రాజకీయాన్ని నిలువరించాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ నినాదం ఎత్తుకున్నారని ఆరోపించారు. మరోవైపు, క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి కేసు నేపథ్యంలో పోలీసు శాఖ తీన్మార్ మల్లన్నకు చెందిన ఇద్దరు గన్మన్లను సరెండర్ చేసింది. పోలీసు శాఖ ఇద్దరి స్టేట్మెంట్ను రికార్డు చేసింది. తీన్మార్ మల్లన్న చెబితే తాము కాల్పులు జరిపామని పోలీసులు విచారణలో తెలిపారు. అంతకుముందు, తీన్మార్ మల్లన్న ఈ దాడిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు కవితపై కేసు నమోదు చేశారు.

# మంగళగిరిలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

అధికారులకు లోకేష్ టార్గెట్ ఇచ్చారు. మంగళగిరిలో ఎక్కడా రూడ్లపై గుంతలు లేకుండా చూడాలన్నారు. దీన్నో సవాల్ గా తీసుకుని పని చేయాలని అధికారులకు లోకేష్ సూచించారు.అలాగే స్వచ్ఛత విషయంలో మంగళగిరిని టాప్ లో నిలబెట్టేందుకు 4.40 కోట్ల రూపాయలతో అత్యాధునిక చెత్త వాహనాలను నారా లోకేష్ ప్రారంభించారు. ఇందులో చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనం కూడా ఉంది. వీటిని ఉండవల్లిలోని తన నివాసం నుంచే లోకేష్ ప్రారంభించారు.

మరోవైపు మంగళగిరిలో గుంతలు లేని రోడ్ల లక్ష్యాన్ని వంద రోజుల్లో సాధించాలని అధికారులకు టార్గెట్ పెట్టిన నారా లోకేష్ ఆ 100 రోజులు పూర్తయిన తర్వాత ప్రజల నుంచి వీటిపై ఫిర్యాదులు కూడా స్వీకరించాలని మరో ఆదేశం కూడా ఇచ్చారు. అదీ వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ఈ ఫిర్యాదులు స్వీకరించేలా చూడాలన్నారు. తద్వారా మంగళగిరిలో రహదారుల విషయంలో ఇకపై ఫిర్యాదులు లేకుండా అధికారులకు టార్గెట్లు ఫిక్స్ చేసేశారు.

# తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అందుబాటులో లేకపోవడంతో మహిళా కమిషన్ సభ్యులు సుదం లక్ష్మీ, రేవతి రావు, ఉమ, అఫ్రోజ్ సహీనాకు ఫిర్యాదు లేఖ ఇచ్చారు.
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్ బీ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ జాగృతి, వివిధ కుల సంఘాల నాయకుల నిరసన తెలిపారు. తీన్మార్ మల్లన్నపై ఎల్ బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ స్థంస్థగత పునఃనిర్మాణంపై

# తుది కసరత్తు : మంత్రి పొన్నం ప్రభాకర్

- గ్రామ శాఖ మండల శాఖ జిల్లా కార్యవర్గం అనుబంధ సంఘాల నియామకంపై విడివిడిగా సమావేశాలు.
- మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరితగతిన పూర్తి చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి.
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలి.
- ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారి ముఖ్య నేతల సమీక్షా సమావేశంలో పీసీసీ మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.



**హైదరాబాద్ (ప్రజాస్వరం) :** ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై గాంధీ భవన్ లో పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిద్దిపేట,సంగారెడ్డి,మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జి లు, నియోజకవర్గ ఇంచార్జీలు, జనరల్ సెక్రెటరీలు, అబ్జర్వర్లతో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నేతలు, మండల అధ్యక్షుల రేసులో ఉన్న ఆశావహులు, జిల్లా కార్యవర్గం ఆశావహులు, అనుబంధ సంఘాల ఆశావాహులతో మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీలో కష్టపడిన వారికే పదవులు వస్తాయని తెలిపారు. ముందు నుండి పార్టీలో యాక్టివ్ గా ఉన్న వారికి మండల అధ్యక్షుల రేసులో అవకాశాలు వస్తాయని తెలిపారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈనెల 15 లోపు సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా తుది కసరత్తు నిర్వహించారు.అందులో బాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నుండి వార్డు, బ్లాక్ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గం,అనుబంధ సంఘాల నియామకం పూర్తి చేసేలా ముఖ్య నేతలతో దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జీలు ఇచ్చిన షార్ట్ లిస్ట్ పై కసరత్తు పూర్తి చేసి పీసీసీ, ఎఐసిసి ఇంచార్జి లకు పంపించనున్నారు.మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులు త్వరలోనే పూర్తి అయ్యేలా కసరత్తు జరుగుతుందని పార్టీ కోసం పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయని వెల్లడించారు.నామినేటెడ్ పోస్టుల్లో బాగంగా చాలా మండలాల్లో మార్కెట్ కమిటీ లు,పట్టణ అభివృద్ధి కమిటీ లు,దేవాలయ కమిటీ లు, తదితర పెండింగ్లో ఉన్న వాటిపై ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ప్రతి గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నేతలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకున్న నిర్ణయం బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిందని దీని ద్వారా కొత్త నాయకత్వానికి కూడా అవకాశాలు వస్తాయని వెల్లడించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల కోసం ఇప్పటి నుండే పని చేయాలని ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఈ సమీక్షా సమావేశం లో మూడు జిల్లా డీసీసీ అధ్యక్షులు, తుంకుంట నర్సారెడ్, ఆంజనేయులు గౌడ్, పార్లమెంట్ ఇంచార్జి ఉపాధ్యక్షులు బండి రమేష్, నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్,జనరల్ సెక్రెటరీలు జగదీశ్వర్ గౌడ్, ధరా సింగ్, ఉప్పల్ శ్రీనివాస్ గుప్త, నందిమల్ల యాదయ్య, చనగాని దయాకర్, అసదుద్దీన్, అబ్జర్వర్లు మెట్టు సాయి కుమార్, పవన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి



**మనోహరబాద్ (ప్రజాస్వరం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించేందుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వ కాబినెట్ ఆమోదం తెలుపడం పై మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు రాజకీయాల్లో మరింత రాణించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి అన్ని పార్టీలు ఇవ్వాలన్నారు. బీసీలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో దీంతో తేలిపోయిందన్నారు. బీసీలకు అన్ని విధాల సహకరించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే నని వారు పేర్కొన్నారు. ఈ సమావేశం లో దండు రమేష్ ముదిరాజ్, సాగర్, ముస్తఫా, బాబా చారిలున్నారు.

## సిద్దిపేట టూ టౌన్ ఎస్సైగా మహమ్మద్ అసిఫ్



**సిద్దిపేట (ప్రజాస్వరం) :** సిద్దిపేట టూ టౌన్ ఎస్సై గా మహమ్మద్ అసిఫ్ భాద్యతలు సవీకరించారు. ఈ స్నాధర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఎస్సై ను కమీషనర్ అభినందించారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని ఆమె తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, కంకర కరువు.



**నిజాంపేట,జులై14( ప్రజా సర్వం):** ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, కంకర కరువవుతుందని బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం రోజున విలేఖర్లతో మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక, కంకర ఎంతో అవసరమని, గతంలో టన్నుకు 2500 వందలు ఉండగా రెండింతలు, మూడింతలు పెంచుతూ దళారులు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే దృష్టి సారించి ఇసుక, కంకర దళారులనుంచి లబ్ధిదారులను కాపాడాలని,అలాగే ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్దఎత్తున ఉద్యమం తీసుకువచ్చి ఇసుక, కంకర లారీలను అడ్డుకొని పేద ప్రజలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, సిద్దిరాం రెడ్డి, సంతోష్ గౌడ్,సంజీవ్, వెంకట్ గౌడ్, నాగభూషణంలు ఉన్నారు.

### గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భాజపా అధ్యక్షులు జిన్నారం



జూలై 14( ప్రజాస్వరం )గుమ్మడిదల మండల కేంద్రంలో గుమ్మడిదళ్ మున్సిపల్ పరిధిలో గల వీరన్న గూడెం,కట్టైనుక గూడెంలో శ్రీ.శ్రీ.శ్రీ పోచమ్మ,ముత్యాలమ్మ, మైసమ్మల బోనాల ఉత్సవంలో గుమ్మడిదల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ పాల్గొని ప్రత్యేక పూజలు పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల గ్రామాలు మున్సిపల్ పరిధిలో గల ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని,అమ్మవార్ల అనుగ్రహాలు ఉండాలని, సకాలంలో వర్షాలు కురువాలని, కోరారని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుజల్పూర్ రాజు, మాజీ ప్రధాన కార్యదర్శి బుచ్చ గారి రాంరెడ్డి, మండల కమిటీ సెక్రెటరీ కానుకుంట ముత్యాల గౌడ్, మండల సీనియర్ నాయకులు రామచందర్,భూత్ అధ్యక్షులు గంగా గౌడ్, రాంరెడ్డి,వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్,శేఖర్ నాయక్ తదిరులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

### పర్యావరణ పరిరక్షణ

# అందరికీ బాధ్యత

### వనమాసంలో మొక్కలు నాటిన ఇన్చార్జి

### - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్



**రామాయంపేట. 14( ప్రజా సర్వం )** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం వనమహొత్సవం కార్యక్రమంలో నిర్వహించారు. స్థానిక అడవి శాఖ ఆధ్వర్యంలో మంజీరా విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మొక్కలు నాటిన వైద్యులు, ఫారెస్ట్ అధికారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాలని, రాబోవు తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్,డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గీత, శ్రీనివాస్ నాయక్, మంజీరా విద్యాలయం కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకులు డాక్టర్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై విద్యార్థుల రాస్తా రోకో

### - సమయానికి బస్సులు ఏర్పాటు చేయాలని ధర్నా



**గుమ్మడిదల జూలై 14( ప్రజాస్వరం )** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లిలో మెదక్-బాలనగర్ రహదారిపై సోమవారం రోజున ఏబీవీపీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీ తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలోని విద్యార్థులు అధిక సంఖ్యలో హైదరాబాద్, నర్సాపూర్, మెదక్, రెండువైపులా పట్టణాలకి విద్యాభ్యాసానికి వెళ్తూ వస్తుంటారు. ఉదయకాల సమయం 7 నుండి 10 గంటల వరకు బస్సులు సరిగా లేకపోవడం విద్యార్థులు ఎక్కువ ఉండడం తో రాకపోకలకు చాలా ఇబ్బంది గురవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతంలో కార్మికులు రోజువారి కూలీలు, ఉద్యోగులు ఉండడంతో సరిపడా బస్సులు లేక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు.మెదక్ డిపో నుండి లేదా జీడిమెట్ల డిపో నుండి మరికొన్ని బస్సులను ఇదే సమయంలో కేటా యించి రోజు వారి సమస్యను ఉపశమనం కల్పించాలని కోరారు. మందకొండ బస్సులు ఉండడం విద్యార్థులకు సరిప డా బస్సు లేకపోవడం రోజు తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించి తగిన సమయంలో బస్సులను కేటాయించాలని కోరారు.

## జిల్లా లో 4,500 మెట్రిక్ టన్నుల

# యూరియా ఇతర ఎరువులు

- రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ...
- రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా.. - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



**మెదక్ జూలై 14 (ప్రజా స్వరం)** జిల్లా వ్యాప్తంగా రైతులకు సమృద్ధిగా 4,500 మెట్రిక్ టన్నుల యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం చిలిపిచెడు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. సోమవారం కలెక్టర్ చిలిపిచేడు మండలంలో విస్తృతంగా పర్యటించి ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. ధరల పట్టికలను పరిశీలించారు. రైతులను విత్తన ధరలపై అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండెంట్ ఆధారంగా అవసరానికి తగ్గట్టుగా ప్రభుత్వం ఎరువులు పురుగు మందులు సరఫరా చేస్తుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎరువులు పురుగు మందులు కొరత ఎక్కడ లేదన్నారు. యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయ ఏర్పడిన పక్షంలో సమస్యను పరిష్కరిస్తూ కొత్త సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. వానాకాలంలో పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం పంటలను జిల్లాలో సమృద్ధిగా పండించుకుని రైతు కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బొల్లారంలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో

# పాల్గొన్న ఆర్డిఎంప



**జిన్నారం జులై (ప్రజాస్వరం) :** జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక 43వ రోజున గౌరవ ఆర్ డీఎం ఏ శ్రీ. శ్రీనివాస్ రావు మున్సిపాలిటీ పరిధిలోని డంప్ యార్డ్ , వైకుంఠ ధామం మరియు క్రీడా ప్రాంగణం పరిశీలించారు.100 రోజుల కార్యక్రమం లో భాగంగా వివిధ వార్డుల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను ఆయన సోమవారం నాడు క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ శ్రీ. బి కిషన్, డి.ఈ.సత్యనారాయణ, ఏఈ , మేనేజర్,వార్డ్ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్
హైదరాబాద్ మంగళవారం 15, జులై 2025

# సాగునీటి విడుదలపై
# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేదు

**- రెండవ పెళ్లి కళ్యాణ లక్ష్మీ చెక్కుపై ఎందుకు అంత శ్రద్ధ - గజ్వేల్, సిద్దిపేట పై కాదు మెదక్ ప్రజలపై దృష్టి పెట్టండి**
**- కాంగ్రెస్ రాగానే రైతుల సమస్యలు మొదలు - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.**





**మెదక్ జూలై 14 (ప్రజా స్వరం)** ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన ఇప్పటికీ సింగూరు నీళ్ల విడుదల పై పాలకులకు శ్రద్ధ ఎందుకులేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు సింగూరు నీటిని విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తో కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు నాట్లు వేసి సింగూరు నీటి కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ఇక్కడి నాయకులు, అధికారులు నీటి విడుదలలో చేయకపోవడంలో అంతర్యం ఏంటో చెప్పాలని అన్నారు. జీవో ప్రకారం ఖరీఫ్ సీజన్ లో సింగూరు నీటిని విడుదల చేయాలని జీవో లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పంటలు వేసిన రైతులు ఒక వైపు నీటి కోసం ఎదురు చూస్తుంటే ఇక్కడి స్థానిక నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇక్కడి ఎమ్మెల్యే గజ్వేల్, సిద్దిపేట నియోజక వర్గాల పై ఉన్న శ్రద్ధ మెదక్ నియోజక వర్గం పై ఎందుకు లేదని అన్నారు. రెండవ పెళ్ళి చేసుకుని రాని కళ్యాణ లక్ష్మీ పై ఉన్న శ్రద్ధ రైతులకు నీటి విడుదల పై ఎందుకు లేదని అన్నారు. సింగూరు నీటి విడుదల తో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల పరిధిలోని వందలాది ఎకరాలకు సాగు నీటి సమస్య తీరుతుందని తెలిపారు. రైతుల సమస్య ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి నీటి విడుదల కు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన లో జీవో ప్రకారం జిల్లాకు రావాల్సిన నీటిని అడగకుండానే విడుదల చేసిందని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నీటి విడుదల పై జాప్యం చేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం హల్దీ పరిధిలోని కాలువలు వెలవెలబోతున్నాయని, మల్లన్న సాగర్ నీటిని సైతం విడుదల చేయాలని కోరారు.

ఈ సాగునీటి విడుదల విషయంలో ప్రభుత్వం నాలుగు రోజుల్లో స్పందించకుంటే రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నా చేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బీ అర్ ఎస్ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, కిష్టయ్య, సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్, జయరాజు తదితులు పాల్గొన్నారు.

## హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన
# ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్





**నిజాంపేట. 14( ప్రజా సర్వం)** మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెరువు తండా గ్రామంలో సోమవారం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ ను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు చేసేవారు రాజకీయంలో రావడం శుభ పరిణయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కలర్ పూసి వదిలేసేది కాదని కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. నాతో ఉన్నవారు కొందరు బస్సు ఎక్కుతుంటారు. మరికొందరు బస్సు దిగుతుంటారు కానీ నాతో మంచి వారు ఉండటం వారికి హ్యాట్సాఫ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్ రామయంపేట నియోజకవర్గం ప్రజలు మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టారని వారిని కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు. నేను చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చేయలేరని నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఎన్నికలలో తాగిపించడం తినిపించడం నా స్టైల్ కాదని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. మెదక్ ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారికి ఏ ముఖ్యమంత్రి దర్శించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిలిపించి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి 35 వేల కోట్ల నిధులు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. 29వేల కోట్లు మెదక్ చర్చికి కేటాయించిందన్నారు. అవసరానికి వాడుకునే వారు బీఆర్ఎస్ పార్టీ అని ఆంధ్ర వాళ్ళతో స్నేహం చేసిన వారు మీరు కాదా అని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. పార్టీ వ్యక్తిగతంగాఈనెల 17న మెదక్ లో టీపీసీసీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి వివేక్ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు మాజీ సర్పంచులు సుమారు 2000 మందితో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉండి పార్టీలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నసీరుద్దీన్,పంజా మహేందర్, కొమ్మటసత్యనారాయణ, చంద్రపాల్,నాగరాజు,దేమే యాదగిరి,సరాఫ్ యాదగిరి, కొమ్మాట బాబు, ఆకుల బాలయ్య, బాజా రమేష్, రవీందర్ రెడ్డి,సామల మహేష్,యూత్ అధ్యక్షులు రాంచందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్,రిషికేష్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో బోనాల జాతర




నాంపల్లి, : నాంపల్లి కోర్టు ఆవరణలోని అమ్మవారి ఆలయంలో సోమవారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ రవి కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంధ్యారాణి, సుజాత, సురేఖ, శారద, స్రవంతి, పద్మావతి, భవిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

కోదాడ, : కోదాడ పట్టణ పోలీసులు తిరుమలగిరిలో సీఎం సభను దృష్టిలో ఉంచు కొని ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీం మాట్లాడుతూ అక్రమ అరెస్టు లను ఖండిస్తూన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ల సుందర్ బాబు, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, శ్రీనివాస్, లింగయ్య, మల్లయ్య గౌడ్ ఉన్నారు.

## జాతీయ ఉత్తమ టీచర్లకు
# దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్, : నిజామాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినిల నుంచి 2025వ సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం ఎంపిక కొరకు మానవ వనరుల మంత్రిత్వ శాఖ, ఢిల్లీ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న
# పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎంపీ బైరెడ్డి శబరి.,కర్ణాటక మంత్రి లక్ష్మి హెబ్బాల్కర్.,మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆరట్లకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న ఎస్వీఆర్ మూర్తిరాజు, సోమవారం ఉదయం విధులకు హాజరైన కొంతసేపటికే గుండెపోటుకు గురై మృతి చెందారు.నల్లజర్లలో జరుగుతున్న లీడర్షిప్ ట్రైనింగ్ పేరిట ఎస్ఎల్డీటీ శిక్షణ తరగతులకు అయన రీసోర్స్ పర్సన్గా వున్నారు. ట్రైనింగ్ ప్రారంభం రోజునే విషాదం నెలకొంది. రాష్ట్రంలో వివిధ కార్యక్రమాలు యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్, లీడర్షిప్ ట్రైనింగ్ పేరిట ఉపాధ్యాయులకు వరుస కార్యక్రమాలివ్వండంతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పడుతుందని ఉపాధ్యాయ సంఘాల ఆరోపణ. గత ఏడాది ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జరిగిన ఇదే శిక్షణకు ఇద్దరు రువురు ప్రధానోపాధ్యాయులు బలవడంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆసంతృప్తి నెలకొంది

## కర్రెగుట్టల్లో హైటెన్షన్

**ములుగు** కర్రెగుట్లలో మరోసారి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా ముకునూరుపాలెం అటవీ ప్రాంతంలో ప్రెజర్ బాంబ్ పేలడంతో బలగాలు అప్రమత్తమయ్యాయి. కర్రెగుట్ట శివారు ప్రాంతాలను జల్లడ పడుతున్నారు. అనుమానితులు సంచరిస్తున్నారనే సమాచారం అందడంతో బలగాలు అక్కడికి చేరుకుని కూంబింగ్ నిర్వహిస్తున్నారు. కాగా మావోయిస్టుల్లో ప్రముఖులను ఆపరేషన్ కగార్ పేరుతో హతమార్చిన విషయం తెలిసిందే. కొంతమంది పోలీసుల ఎదుట కూడా లొంగిపోయారు.

## కన్న కొడుకులనుంచి ప్రాణహాని వుంది

**– ఓ తల్లి ఆవేదన**

**హైదరాబాద్** కన్న కొడుకుల నుండి ప్రాణహాని ఉందంటూ , ఓ వృద్ధ కన్న తల్లి రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంది. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజ్ గిరి కు చెందిన 67 ఏళ్ల భద్రమ్మ తన గోడును వెళ్లబోసుకుంది. తన భర్త కష్టపడి సంపాదించిన ఆస్తిని ... తన కొడుకులు అనిల్ , వినయ్ లు అక్రమంగా ఆక్రమించుకొని తనను రోడ్డుపాలు చేశారని కన్నీరు పెట్టుకుంది. తన కూతురు చేరదీయకపోతే అడుక్కొని బ్రతకాల్సిన పరిస్థితి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేసింది. మూడు కోట్ల విలువ చేసే ఆస్తిని కాజేయలని నకిలీ పత్రాలను సృష్టించారని భద్రమ్మ తెలిపింది. దీనిపై మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ లో తన కొడుకుల పై ఫోర్జరీ కేసు నమోదు చేసిన , ఇప్పటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తనను ఎలాగైనా అంతమొంధించి ఆస్తిని కాజేయలని చూస్తున్నారని... తన కొడుకులు అనిల్ , వినయ్ లపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని భద్రమ్మ పోలీసులను వేడుకుంది.

## కోటపల్లి మండల మైలర్ దేవరపల్లి నుండి జిన్నారం వరకు డబుల్ రోడ్ వేయాలి

**వికారాబాద్** కోటపల్లి బంటారం మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టరుకు ప్రజావాణి ద్వారా మెమొరాండం అందజేశారు. మైలారం దేవరంపల్లి నుండి జిన్నారం గేటు వరకు ఉన్న సుమారు 4 కిలోమీటర్ల పంచాయత్ రాజ్ రోడ్డును ఖీడః రోడ్డుగా మార్చి, డబుల్ రోడ్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మార్గం వికారాబాద్ జిల్లా కేంద్రానికి కోటపల్లి, బంటారం మండలాల పరిసర గ్రామాలన్నింటికీ అత్యంత సమీప రూట్ కావడం వల్ల, రద్దీ రోజురోజుకీ పెరుగుతోంది. ప్రస్తుత రహదారి సింగిల్గా ఉండటంతో ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నన్నాయి కాబట్టి ప్రమాదాలు జరగకుండా వెంటనే రోడ్డు ను మంజూరు చేయాలని వారు కోరారు. మా గ్రామాల రోడ్డు పరిస్థితి మెరుగుపరచి, డబుల్ రోడ్ మంజూరు చేస్తే జిల్లా కేంద్రానికి చేరిక సులభమవుతుంది. అని గ్రామస్థులు కలెక్టర్ గారిని కోరారు. పై సమస్యపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## రైతుకు సిరులు కురిపించే
# పంట ఆయిల్ ఫామ్ పంట

షాబాద్ మండలం పెద్దవేడు గ్రామ పరిధిలో సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి పొలంలో మేఘా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చేర్మెన్ మధుసూదన్ రెడ్డి. కలిసి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ లో మొక్కలను నాటారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కంప్లీట్ సహకారంతో మనం ఆల్మోస్ట్ 15000 ఒక నెలలోనే తెలంగాణ రాష్ట్రంలో సాధించడం జరిగింది. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కంపెనీ సహకారంతో రంగారెడ్డి జిల్లా ఒక ఎగ్జాంపుల్ మనకు రైతులు సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, భూమి ఎంత కాస్ట్ ఉన్నా కూడా ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. రానున్న రోజుల్లో ముఖ్యంగా ఈ పంటకి రైతులకు ఎంతగానో లాభాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సహకారం సబ్సిడీ ఒక రైతు 50,875 రూపాయలు ప్రతి ఎకరాకి ఇవ్వడం జరుగుతుంది. పామ్ ఆయిల్ సాగుకు రంగారెడ్డి జిల్లా లో రైతులు ఎక్కువ గా ఆసక్తి చూపుతూ ఇప్పటికే 4 వేల ఎకరాలు సాగు చేస్తున్నారు.సర్దార్ నగర్ మార్కెట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేసింది. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ ఏకకాలంలో అమలుపరిచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది. రంగారెడ్డి జిల్లాలో 2 లక్షల 83 వేల మంది రైతులకు 323 కోట్ల50 లక్షల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం. చేవెళ్ల నియోజకవర్గంలో 82,000 మంది రైతులకు 87 కోట్ల రైతు భరోసా అందించగా, షాబాద్ మండలంలో 19,000 మంది రైతులకు 23 కోట్ల రైతు భరోసా అందించాం.

## మా పనుల బిల్లును చెల్లించండి

**హైదరాబాద్** మన ఊరు – మన బడి పథకములో ప్రభుత్వ పాఠశాలలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని మన ఊరు– మన బడి కాంట్రాక్టర్లు వాపోయారు. సోమవారం నాడు పాఠశాల విద్యా కమిసనర్ కార్యాయలం ముందు నిరసనకు దిగారు. నిరసనకారులు మాట్లటాడుతూ గత ప్రభుత్వ హయాములో 2022–23 విద్యా సంవత్సరములో మన ఊరు – మన బడి పథకము కింద, పలు రకాల అభివృద్ధి పనులు చేసాం. అదనపు తరగతి గదులు, మరుగు దొడ్లు, భోజన శాలలు, ప్రహరీ గోడలు, మంచినీటి సంపులు నిర్మించి తదితర అభివృద్ధి పనులు చేపట్టాము. రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, చితక కంట్రాక్టర్ల మైన మేము వందల సంఖ్యలో పాఠశాలలను అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టాము. చేపట్టిన పనులు వివరాలను ఇంజనీరింగ్ అధికారులు మెజర్ మెంట్ బుక్ (ఓ.ః) లలో రికార్డ్ చేసి ఆన్లైన్ లో నమోదు చేశారు. ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి బల్లలు ఇవ్వరపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999